

పోలింగ్ కేంద్రాల్లో పూర్తిస్థాయి సౌకర్యాలు
పోలింగ్ కేంద్రాల వద్ద పూర్తి సౌకర్యాలు కల్పిస్తామని జేసీ భావన వశిష్ఠ తెలిపారు. 8లో



సంక్షేమ ప్రదాత సీఎం జగన్
రాష్ట్ర ప్రజల సంక్షేమ ప్రదాత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. 9లో



జింకల సందడి
విశాఖ నగరంలోని ఆరిలోవ ప్రాంతంలో జాతీయ రహదారి పక్కన జింకలు పచ్చిక, చెట్ల చిగుళ్లు మేస్తూ సందడి చేశాయి.

రంపచోడవరం నియోజకవర్గం.. 11 మండలాలు.. ఎటు చూసినా దట్టమైన అభయారణ్యం.. కనీస మౌలిక వసతులు లేక గిరిజనులు ఎన్నో ఇబ్బందులు. ప్రస్తుత పరిస్థితి ఇందుకు భిన్నం.. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. సుమారు రూ.1500 కోట్లకు పైగా సంక్షేమానికి ప్రభుత్వం వెచ్చించడంతో గిరిజనుల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడ్డాయి. మరో రూ. 1500 కోట్లకు పైగా నిధులు అభివృద్ధికి కేటాయించడంతో పూర్తిస్థాయిలో వసతులు అందుబాటులోకి వచ్చాయి. రంపచోడవరంలో టీటీడీ ఆధ్వర్యంలో శ్రీవారి ఆలయం నిర్మించి ఆధ్యాత్మికంగానూ అభివృద్ధి చేసింది. జలవిద్యుత్ ప్రాజెక్టుల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించడంతో పొల్లూరు జల విద్యుత్ కేంద్రం రాష్ట్రానికి తలమానికంగా నిలవనుంది. ఇక్కడ 5,6 యూనిట్ల నిర్మాణం రూ.530 కోట్లతో జరుగుతోంది. పూర్తయితే మరింత వెలుగులు పంచనుంది.

- రూ.3 వేల కోట్లతో సంక్షేమం. అభివృద్ధి
- 40 వేల ఎకరాల పోడు భూములకు పట్టాలు
- రూ. 49.26 కోట్లతో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి
- పొల్లూరు జల విద్యుత్ కేంద్రంలో రూ.530 కోట్లతో 5,6 యూనిట్ల నిర్మాణం
- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే అన్ని రంగాల్లో రాణింపు



5,6 యూనిట్లు ఏర్పాటుకానున్న పొల్లూరు జల విద్యుత్ కేంద్రం (ఇన్‌సెట్) చురుగ్గా జరుగుతున్న కొత్త యూనిట్ల పనులు

కొండకోనల్లో ప్రగతి వెలుగులు

రంపచోడవరం
గ్రౌండ్ సాక్షి రిపోర్ట్

రంపచోడవరం: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో రంపచోడవరం నియోజకవర్గం ఎన్నడూలేని విధంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది. అర్హులందరికీ సంక్షేమ పథకాలతో పాటు పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించింది. మారుమూల గ్రామాలకు రహదారి సౌకర్యం, సమాచార వ్యవస్థ, విద్య, వైద్య వసతులను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెచ్చింది.

18,331 మందికి 46,820 ఎకరాలు
18,331 మందికి 46,820 ఎకరాల పోడు భూములకు పట్టాలు మంజూరు చేసింది.

140 సచివాలయ భవనాల పూర్తి
డివిజన్ పరిధిలోని 11 మండలాల్లో 140 గ్రామ సచివాలయాల భవన నిర్మాణం పూర్తయింది.

ఇంటింటికి కుళాయిలు
జలజీవన్‌మిషన్ పథకంలోమొదటి విడతలో వంద గ్రామాల్లో తాగునీటి కుళాయిలు ఏర్పాటుకు ప్రభుత్వం రూ. 67.79 కోట్లు వెచ్చించింది. వీటిలో 199 చోట్ల పనులు పూర్తయ్యాయి.

15 రోడ్ల నిర్మాణానికి తొలగిన అడ్డంకులు
15 రోడ్లకు అటవీ అభ్యంతరాలు తొలిగాయి. మారేడుమిల్లి మండలంలోని మర్రివాడ- బుగ్గిలోవ, భీమవరం-అర్జునలోవ, వేటుకూరు-దేవుడులంక, దొరవారివీధి-మట్లగొమ్మి, అడ్డతీగల మండలంలో దుశ్చర్తి-డి.పోలవర్పడు, బడదాం-ఉయ్యలమడుగు, ఉయ్యలమడుగు-గొర్రిగొమ్మి, బడదాం, మట్లపాడు, జడేరు జంక్షన్- పనుకురాతిపాలెం, రాజవొ మ్మంగి మండలంలో దోనెలపాలెం-గొబ్బిలమడుగు, రాజవొమ్మంగి-బూరుగుపల్లి రోడ్లకు చిక్కులు తొలగాయి.

ఆధ్యాత్మికంగా..
నియోజకవర్గాన్ని ఆధ్యాత్మికంగాను ప్రభుత్వం అభివృద్ధి చేసింది. ఐ.పోలవరం సమీపంలోని పులిమెట్టపై సుమారు రూ.7.50 కోట్లతో టీటీడీ ఆధ్వర్యంలో శ్రీవారి ఆలయం నిర్మించింది. టీటీడీ శ్రీవాణి ప్రాజెక్ట్‌లో భాగంగా నియోజకవర్గంలోని గిరిజన గ్రామాల్లో 82 ఆలయాలను నిర్మిస్తోంది. ఒకొక్క దానికి రూ.10 లక్షలు వెచ్చిస్తోంది. ఇవన్నీ రెండు నెలల్లో పూర్తి కానున్నాయి.

సాగునీటి వరంగా..
గోదావరి డెల్టాకు విద్యుత్ ఉత్పత్తి అనంతరం 8 నుంచి 10 టీఎంసీల నీటిని ఏటా రబీలో ప్రభుత్వం అందిస్తోంది. దీనివల్ల సుమారు 8.96 లక్షల ఎకరాలకు బెట్ట పరిస్థితులు ఏర్పడిన సందర్భంలో ఉపయోగపడతుంది.

అన్నదాతకు అండగా..
రంపచోడవరంలో ఏర్పాటుచేసిన రూ.67 లక్షలతో ఏర్పాటుచేసిన అగ్రి టెస్టింగ్ ల్యాబ్ రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంది. దీనిని రూ.67 లక్షలతో నిర్మించింది.

సీలేరు విద్యుత్ కాంప్లెక్సు పరిధిలోని జల విద్యుత్ కేంద్రాల నిర్వహణ, విస్తరణ పనులపై గత టీడీపీ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహించింది. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సూచనల మేరకు పొల్లూరు జలవిద్యుత్ కేంద్రంలో కొత్త యూనిట్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.

పెరగనున్న 'పొల్లూరు' ఉత్పత్తి సామర్థ్యం

పొల్లూరు జలవిద్యుత్ కేంద్రంలో నాలుగు యూనిట్ల ద్వారా 460 మెగావాట్లు విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. అదనంగా విద్యుత్ ఉత్పత్తి కోసం రూ. 530 కోట్ల వ్యయంతో ఐదు, ఆరు యూనిట్లు నిర్మాణం చేపట్టారు. ఇవి పూర్తయితే అత్యధిక ఉత్పత్తి సామర్థ్యం గల ప్రాజెక్టుగా రాష్ట్రంలో పొల్లూరు జలవిద్యుత్ కేంద్రానికి ప్రత్యేక గుర్తింపు లభించనుంది.



స్థాయి పెరగనున్న పొల్లూరు జల విద్యుత్ కేంద్రం

నిరంతరం విద్యుత్ సరఫరా
రాష్ట్రం విడిపోయిన తరువాత తెలంగాణకు చెందిన 4 మండలాలు జిల్లాలో కలిశాయి. అయితే వాటికి తెలంగాణలోని సీతారామపట్నం నుంచి ఎటపాకలోని సబ్‌స్టేషన్‌కు సరఫరా జరిగేది. దీనివల్ల తరచూ అంతరాయం ఏర్పడేది. ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడంతో రూ. 39 కోట్లతో చింతూరులో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మించింది. నాలుగు మండలాలకు నిరంతరం విద్యుత్ సరఫరా అవుతోంది.

సంక్షేమ ఫలాలు

పథకం	లబ్ధిదారులు	మొత్తం (రూ.కోట్లలో)
వైఎస్సార్ పెన్షన్ కానుక	49,175	680
అమ్మ ఒడి	38000	180
వైఎస్సార్ చేయూత	20148	130
వైఎస్సార్ ఆసరా	48000	80
రైతు భరోసా	54000	320
వైఎస్సార్ కాపు నేస్తం	1171	5
ఉచిత పంటల బీమా	1074	1.83
జగనన్నవిద్యా దీవెన	5000	10
జగనన్న వసతి దీవెన	3000	5
వైఎస్సార్ వాహన మిత్ర	975	3.75
సున్నా వడ్డీ పంట రుణాలు	5,015	70.10
జగనన్న చేదోడు	680	5.20
వైఎస్సార్ ఆరోగ్యశ్రీ	18,331	22.38
జగనన్న విద్యా కానుక	52,681	12.74
జగనన్న తోడు	4,074	40.74

ఎన్నడూ లేనంతగా అభివృద్ధి



ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గిరిజనుల హృదయాల్లో చెరగని ముద్ర వేశారు. ఆయనను మరోసారి ముఖ్యమంత్రిగా గిరిజనులు కోరుకుంటున్నారు. అభివృద్ధి, సంక్షేమానికి రూ. 3వేల కోట్లకు పైగా నిధులు వెచ్చించారు. గిరిజనులకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు రంపచోడవరంలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణం చేపట్టారు. రంపచోడవరం ఏరియా ఆస్పత్రిలో ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చారు. ఏజెన్సీలో కొత్త పీహెచ్‌సీల ఏర్పాటుతో వైద్య సేవలను మరింత బలోపేతం చేశారు. కొండపోడు భూములకు పట్టాలు మంజూరు చేసి, రైతు భరోసా అమలు చేసిన ఘనత జగనన్నకు దక్కుతుంది. గిరిజనుల అభివృద్ధికి తమ ప్రభుత్వం విశేష కృషి చేసింది. మారేడుమిల్లి-గుర్తేడు రోడ్డు, చవిటిదిబ్బలు రోడ్డు, గంగవరం- కొత్తపల్లి రోడ్డు, కొండకాలువలపై వంతెనల నిర్మాణం చేపట్టాం. వర్షాకాలంలో కాలువలు పొంగితే బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయేవి. బ్రిడ్జిల నిర్మాణంతో ఆ సమస్య తప్పింది. స్కిల్ డవలప్‌మెంట్ ఆధ్వర్యంలో 9 మెగా జాబ్‌మేళాలు, 13 మినీ జాబ్ మేళాలు నిర్వహించాం. 1600 మందికి వివిధ కంపెనీల్లో ఉద్యోగాలు పొందారు. స్కిల్ హబ్ ద్వారా 150 మందికి శిక్షణ, అనంతరం ఉద్యోగాలు కల్పించాం. మలేరియాను పూర్తిగా నివారించాం. గ్రామ సచివాలయ వ్యవస్థతో మారుమూల గ్రామాల్లో సైతం స్థానికంగా సేవలు అందుబాటులోకి రావడంతో గిరిజనులకు వ్యయప్రయాసలు తప్పాయి.

– నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్యే, రంపచోడవరం

మారిన పాఠశాలల రూపురేఖలు



ఆధునిక సౌకర్యాలతో తరగతి గది

నాడు-నేడు పథకంలో భాగంగా రంపచోడవరం డివిజన్‌లో ఫేజ్ వన్ 133 పాఠశాలల్లో రూ. 32.42 కోట్లతో పనులు చేపట్టి పూర్తి చేశారు. అలాగే ఫేజ్ 2లో 174 పాఠశాలల్లో రూ. 43.47కోట్ల వ్యయంతో పనులు ప్రారంభించారు. విలీన మండలాల్లో ఫేజ్-వన్‌లో 78 పాఠశాలల్లో రూ. 16.67కోట్ల వ్యయంతో అభివృద్ధి చేశారు. ఫేజ్-2లో 106 పాఠశాలల్లో రూ. 28.91 కోట్ల వ్యయంతో పనులు జరుగుతున్నాయి. గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలు, జెడ్పీ ఉన్నత పాఠశాలలు, ఎంపీపీ పాఠశాల్లో మౌలిక వసతులు కల్పించారు. చింతూరులో రూ.కోటి వ్యయంతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణం చేపట్టారు. జగనన్న విద్యాదీవెనలో 907 పాఠశాలల్లో 52,681 మందికి రూ.12.74 కోట్ల మేర లబ్ధి చేకూరింది.

పూర్తిస్థాయిలో రోడ్లు



మారేడుమిల్లి- ఆకుమామిడి కోట రోడ్డు

రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో 2019 నుంచి 2024 వరకు 192.89 కిలోమీటర్లు మేర 12 రోడ్లను రూ. 172.16 కోట్ల వ్యయంతో చేపట్టింది. మారేడుమిల్లి-గుర్తేడు రోడ్డు నిర్మాణంతో సుమారు వంద గిరిజన గ్రామాలకు మెరుగైన రవాణా సౌకర్యం ఏర్పడింది. పందిరిమామిడి- చవిటిదిబ్బలు, గంగవరం- కొత్తపల్లి, గోకవరం
- పోతవరం రోడ్ల నిర్మాణం పూర్తయింది. గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ ద్వారా రూ. 100 కోట్ల వ్యయంతో 205.55 కిలోమీటర్ల మేర 55 రోడ్లకు సంబంధించి నిర్మాణ పనులు జరుగుతున్నాయి. మారేడుమిల్లి-ఆకుమామిడికోట మధ్య ఏళ్ల తరబడి నిలిచిపోయిన బ్రిడ్జి కొద్దిరోజుల్లో అందుబాటులోకి రానుంది. దీనివల్ల వంద గ్రామాల గిరిజనులకు ఉపయోగపడుతుంది. డివిజన్ కేంద్రమైన రంపచోడవరంలో రూ.2 కోట్లతో మెయిన్‌రోడ్డును ఆధునికీకరించారు.

చేరువైన ఆధునిక వైద్యం

గత టీడీపీ ప్రభుత్వ హయాంలో రంపచోడవరం ఏరియా ఆస్పత్రి స్థాయి పెంపు కేవలం ప్రకటనకు పరిమితమైంది. అప్పటిలో ఎటువంటి వసతులు కల్పించలేదు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత ఏరియా ఆస్పత్రిలో వంద పడకల వసతితో పాటు రూ. 12.60 కోట్లతో మాతాశిశు సంరక్షణ భవనం నిర్మించారు. రంపచోడవరంలో రూ. 49.26 కోట్లతో చేపట్టిన మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి భవన నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఏళ్ల తరబడి ఖాళీగా ఉన్న ప్రత్యేక వైద్య నిపుణుల పోస్టులు భర్తీ చేశారు.

- ప్రతీ రోజు 400 మంది రోగులు వైద్య సేవలు పొందుతున్నారు. 150 మంది వరకు ఇన్‌పేషంట్లకు వైద్యం అందిస్తున్నారు. ఆస్పత్రిలో 16 మంది వైద్యులు ఉండగా ఆరుగురు ప్రత్యేక వైద్య నిపుణులు ఉన్నారు.
- ఏడాది కాలంలో 500 మేజర్ సర్జరీలు చేశారు.



చింతూరు ఆస్పత్రిలో డయాలసిస్ సెంటర్

ఏజెన్సీలో వైద్య సేవలు బలోపేతం చేసేందుకు రూ. 21.09కోట్ల వ్యయంతో 13 కొత్త పీహెచ్‌సీ భవనాలు నిర్మించారు.పీహెచ్‌సీల్లో వైద్య పోస్టులు భర్తీ చేశారు.

- నాడు-నేడులో భాగంగా రూ. 5.16 కోట్ల వ్యయంతో పీహెచ్‌సీల భవనాలకు మరమ్మతులు చేయించారు. రంపచోడవరంలో బర్త్ వెయింటింగ్ హాలు నిర్మించారు.
- అంగన్‌వాడీ మెనులో మార్పులు చేసి పౌష్టికాహారం అందించడం ద్వారా మతాశిశు మరణాలను అరికట్టారు.
- ఆరోగ్యశ్రీ చికిత్స పొందిన వారికి వైఎస్సార్ ఆరోగ్య ఆసరా 6735 మందికి రూ. 5.31 కోట్లు జీవన భృతి అందజేశారు.

చింతూరులో డయాలసిస్ సెంటర్
విలీన మండలాల్లో కాళ్లవాపు వ్యాధితో గిరిజనులు ప్రాణాలు కోల్పోయారు. సమస్యను తెలుసుకున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చింతూరు ఏరియా ఆస్పత్రిలో డయాలసిస్ సెంటర్‌ను రూ.40 లక్షలతో ఏర్పాటు చేశారు. గతంలో డయాలసిస్ కోసం కిడ్నీ రోగులు కాకినాడ జీజీహెచ్‌కు వెళ్లాల్సి వచ్చేది. డయాలసిస్ సెంటర్ ఏర్పాటుతో విలీన మండలాల్లోని కిడ్నీ వ్యాధిగ్రస్తులంతా చింతూరులో ఏర్పాటుచేసిన డయాలసిస్ సెంటర్‌లో వైద్య సేవలు పొందుతున్నారు.

పాడేరు అసెంబ్లీలో టీడీపీకి చుక్కెదురు!

- ఈ సారీ మిత్రపక్షానికే టికెట్ కేటాయించే అవకాశం
- పొత్తు కుదిరిన ప్రతిసారీ ఆ పార్టీ నేతల ఆశలు గల్లంతు
- బీజేపీకి కేటాయించే అవకాశం
- స్పష్టం చేసిన టీడీపీ, జనసేన అధిష్టానాలు?
- అమరావతి నుంచి నిరాశతో వెనుదిరిగిన నేతలు
- నేడు అనుచరులతో సమావేశం కానున్న గిడ్డి ఈశ్వరి
- తిరుగుబాటు అభ్యర్థిగా పోటీచేసే అవకాశం

పాడేరు: పాడేరు అసెంబ్లీ నియోజకవర్గంలో 20 ఏళ్లుగా ఎమ్మెల్యే లేని టీడీపీ ఈసారి ఎన్నికల్లో కూడా కనుమరుగు కానుంది. పొత్తుల్లో భాగంగా బీజేపీకి పాడేరు అసెంబ్లీ స్థానం కేటాయిస్తున్నట్లు ముందస్తు సమాచారం మేరకు స్థానికంగా టీడీపీ నుంచి టికెట్ ఆశిస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి గిడ్డి ఈశ్వరి, కిల్లు రమేష్‌నాయుడు, కొట్టగుళ్లి సుబ్బారావు, జనసేనకు చెందిన వంపూరు గంగులయ్య అమరావతిలో మకాం వేశారు. టికెట్ బీజేపీకి కేటాయించినట్టు వారికి టీడీపీ, జనసేన అధిష్టానాలు చెప్పడంతో నిరాశకు గురైనట్టు తెలిసింది. 20 ఏళ్లుగా నియోజకవర్గంలో టీడీపీ జెండాలు మోస్తున్నామని ఈసారి ఎలాగైనా టికెట్ కేటాయించాలని టీడీపీ నాయకులు ఒత్తిడి తెచ్చినట్టు సమాచారం. అయినప్పటికీ పొత్తులో భాగంగా బీజేపీకి కేటాయిస్తున్నట్లు టీడీపీ అధిష్టానం తేల్చి చెప్పడంతో అమరావతి వెళ్లిన నాయకులంతా నిరాశతో వెనుదిరిగినట్టు ప్రచారం జరుగుతోంది.

20 ఏళ్లుగా దక్కని అధికారం..
పాడేరు అసెంబ్లీ నియోజకవర్గంలో చివరిసారిగా 1999 ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థి గెలిచి 2004 వరకు కొనసాగారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు పాడేరు నియోజకవర్గంలో ఏకధాటిగా 20 ఏళ్లుగా టీడీపీకి అధికారం దక్కలేదు. 2004 ఎన్నికల్లో టీడీపీ పోటీ చేసినప్పటికి అప్పట్లో బీఎస్పీ అభ్యర్థి లకే రాజారావు గెలుపొందారు. 2009 ఎన్నికల్లో టీడీపీ, వామపక్షాలతో జతకట్టడంతో టీడీపీ తరపున ఎవ్వరు పోటీ చేయలేదు. సీపీఐ తరపున దివంగత గొడ్డేటి దేముడు పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి పసుపులేటి బాలరాజు చేతిలో ఓటమి చెందారు. 2014 ఎన్నికల్లో కూడా మిగతా 8వ పేజీలో ▶

క్లుప్తంగా

ఏపీ జెన్‌కో చీఫ్ ఇంజనీర్ శ్రీధర్ బదిలీ



మోతుగూడెం : లోయర్ సీలేరు జల విద్యుత్ కేంద్రాల చీఫ్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న బి.శ్రీధర్‌కు విజయవాడలో ఏపీ జెన్ కో ట్రైనింగ్ సెంటర్ సీఈగా బదిలీ అయ్యింది. ఈయన 13 నెలలుగా లోయర్ సీలేరు చీఫ్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నారు. ఈయన స్థానంలో కొత్త సీఈగా ఎవరిని నియమించలేదు. ఈనెలఖరు వరకు బి. శ్రీధర్ ఇక్కడే సీఈగా విధులు నిర్వహిస్తారని సంబంధిత అధికారవర్గాలు తెలిపాయి.

అనుమతులు లేని ఆయుధాలు అప్పగించండి

- చింతపల్లి ఏఎస్పీ ప్రతాప్ శివకిషోర్

చింతపల్లి రూరల్: కలెక్టర్ అనుమతులు లేని ఆయుధాలను ఉపయోగించడం నేరమని, అటువంటి ఆయుధాలను సంబంధిత పోలీస్ స్టేషన్‌లో వారం రోజుల్లోగా స్వచ్ఛందంగా అప్పగించాలని చింతపల్లి ఏఎస్పీ ప్రతాప్‌శివ కిశోర్ సూచించారు. ఈమేరకు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రానున్న ఎన్నికల దృష్ట్యా ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిబంధనలు అతిక్రమించి నాటు తుపాకులు, ఆయుధాలు కలిగి ఉన్నట్‌లైతే అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

తేనె కొనుగోలు ధర రూ.250కు పెంపు

- జీసీసీ ఎండీ సురేష్ కుమార్

సాక్షి,పాడేరు: రాష్ట్ర వ్యాప్తంగా అటవీ ప్రాంతాల్లో గిరిజనులు సేకరించే తేనె కొనుగోలు ధరను కిలో రూ.200 నుంచి రూ.250కు పెంచామని జీసీసీ ఎండీ సురేష్‌కుమార్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. తేనెను సేకరించే గిరిజనులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. తేనె సేకరణలో ఎఫ్ఎస్ఎస్ఏఐ ప్రమాణాలను పాటించాలని గిరిజనులకు సూచించారు. గిరిజనుల నుంచి కొనుగోలు చేసిన తేనెకు సంబంధించి నగదును వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామన్నారు. జీసీసీ మేనేజర్లు, ఇతర సిబ్బంది తేనె ధర పెంపుపై గ్రామాలలో గిరిజనులకు అవగాహన కల్పించాలని ఆదేశించామన్నారు. రాష్ట్రంలోని పాడేరు, చింతపల్లి, రంపచోడవరం, తిరుపతి, శ్రీశైలం డివిజన్ల పరిధిలో తేనె అధికంగా లభ్యమవుతుందన్నారు. గిరిజనుల నుంచి కొనుగోలు చేసిన తేనెను రాజమండ్రి, చిత్తూరులోని కర్మాగారాల్లో శుద్ధి చేసి వినియోగదారులకు విక్రయిస్తామన్నారు. ఆన్‌లైన్ విధానం ద్వారా ఏపీతో పాటు ఇతర రాష్ట్రాలలోను తేనెలను విక్రయిస్తున్నామన్నారు. తేనె, తదితర గిరిజన ఉత్పత్తులను కొనుగోలు చేసే వారు www.apgirijanaonine.com వెబ్‌సైట్‌లో సంప్రదించాలని ఆయన కోరారు.

పోలింగ్ కేంద్రాల్లో పూర్తిస్థాయి సౌకర్యాలు



బూదరాళ్ల పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి వస్తున్న ఆర్వో భావన వశిష్ఠ



మత్స్యపురంలో ఓటు వినియోగంపై అవగాహన కల్పిస్తున్న డిప్యూటీ కలెక్టర్ వీవీఎస్‌శర్మ



సంతారిలో పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఐటీడీఏ పీవో అభిషేక్

జాయింట్ కలెక్టర్ భావన వశిష్ఠ

కొయ్యూరు: పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తామని పాడేరు అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి, జేసీ భావన వశిష్ఠ తెలిపారు. బుధవారం ఆమె మండలంలోని బూదరాళ్ల,మర్రివాడ, కొయ్యూరు,రాజేంద్రపాలెం,రావణాపల్లి,కొండగోకిరి, చిట్టింపాడు,డౌనూరు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. రాజేంద్రపాలెం పోలింగ్ కేంద్రంలో విద్యుత్, ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తహసీల్దార్ డి రాజేశ్వరరావు,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఈవీఎంలపై అవగాహన అవసరం

ముంచంగిపుట్టు: ఈవీఎంలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని డిప్యూటీ కలెక్టర్ వీవీఎస్‌శర్మ సూచించారు. మండలంలోని మారుమూల బాబుశాల పంచాయితీ మత్స్యపురం, కాండ్రంగివలస గ్రామాల్లో బుధవారం ఆయన పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈవీఎం పరికరం ద్వారా ఓటు హక్కు వినియోగంపై గిరిజనులకు అవగాహన కల్పించారు. సుజనకోటలో శ్రీగంగమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ముంచంగిపుట్టులోని నాలుగు రోడ్ల కూడలి వద్ద ఈవీఎంల ద్వారా ఓటుహక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. తహసీల్దార్ రఫీ, ఆర్ఐ రవికుమార్, బీఎల్వోలు పాల్గొన్నారు.

ఎంఈవోకు షోకాజ్ నోటీసు

హుకుంపేట: పోలింగ్ కేంద్రాల పరిశీలనకు హాజరుకాని ఎంఈవోకు షోకాజ్ నోటీసు జారీ చేయాలని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని పాడేరు ఐటీడీఏ పీవో, అరకు అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి అభిషేక్ ఆదేశించారు. బుధవారం ఆయన మండలంలో విస్తృతంగా పర్యటించారు. గడుగుపల్లి, సంతారి, లివిటి, రాప, దుర్గం, మత్స్యపురం, తురకలమెట్ట, తాడిపుట్టు, చీకుమద్దుల పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఎంఈవో చెల్లయ్య హాజరుకానందున ఆయనకు షోకాజ్ నోటీసు జారీ చేయాలని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారికి సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ప్రజా ప్రతినిధుల ఫొటోలు లేకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు సెక్టార్, బూత్‌స్థాయి అధికారులు పాల్గొన్నారు.

దొంగలు హల్‌చల్.. పోలీసులు అప్రమత్తం

- రాత్రిపూట తనిఖీలు ముమ్మరం
- ఇరు రాష్ట్రాల సరిహద్దులో బీఎస్ఎఫ్ బలగాల గస్తీ



ముంచంగిపుట్టులో రాత్రిపూట తనిఖీలు చేస్తున్న పోలీసులు

ముంచంగిపుట్టు: ఆంధ్రా-ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లోని గిరిజన గ్రామాల్లో దొంగల భయం పట్టుకుంది. గత నెల రోజులుగా కత్తులు,నాటు తుపాకీలతో దొంగలు హల్‌చల్ చేస్తూనే ఉన్నారు. ఈ నెల 11వ తేదీ రాత్రి మాకవరంలో సతీష్ అనే గిరిజనుడి దుకాణం, ఇంట్లో బీభత్సం సృష్టించారు. రూ.2.10 లక్షల నగదు, నాలుగున్నర తులాల బంగారం పట్టుకుపోయారు.

- ఇటీవల జోలాపుట్టు మార్గంలో కత్తులు చూపించి, బైకుపై వెళ్తున్న కాంట్రాక్టర్‌ను బెదించి రూ.5 వేలు పట్టుకుపోయారు. అంతేకాకుండా ఈ నెల2వ తేదీన వనగుమ్మ పంచాయతీ ఆసరాడ గ్రామ సమీపంలో రాత్రి పూట బైకుతో వస్తున్న ఇద్దరు వ్యక్తులను నలుగురు అడ్డుకునేందుకు ప్రయత్నించారు. వారు చాకచక్యంగా తప్పించుకున్నారు. జోలాపుట్టు,డుడుమ నుంచి ఒడిశా వెళ్లే మార్గాల్లో రాత్రిపూట ఇటువంటి సంఘటనలు చోటుచేసుకుంటున్నదున సరిహద్దు గ్రామాల ప్రజలు హడలిపోతున్నారు. దీంతో సరిహద్దు గ్రామాలైన రంగబయలు, వనగుమ్మ, డొడిపుట్టు, మాకవరం, జోలాపుట్టు పనసపుట్టు ప్రాంతాల్లో గిరిజనులు రాత్రిపూట స్వచ్ఛందంగా పహరా కాస్తున్నారు. బయట వ్యక్తులను గ్రామాల్లోకి రాకుండా అడ్డుకుంటున్నారు.

మండల కేంద్రంలో..

ముంచంగిపుట్టు మండల కేంద్రంలో సీఆర్‌పీఎఫ్ పోలీసు బలగాలు రాత్రిపూట తనిఖీలు ముమ్మరం చేశాయి. జి.మాడుగుల సీఐ రమేష్ ఆదేశాల మేరకు రాత్రి వేళల్లో రాకపోకలు సాగించే వాహనాలను తనిఖీ చేసి వారి వివరాలు తెలుసుకుని విడిచి పెడుతున్నారు.అనుమానితులను ప్రశ్నిస్తున్నారు.

దీంతో పాటు ఏవోబీ సరిహద్దు ప్రాంతమైన జోలాపుట్టు వద్ద ఒడిశా బీఎస్ఎఫ్ బలగాలు సైతం తనిఖీలు ముమ్మరం చేశాయి. రాత్రిపూట ఇరు రాష్ట్రాల రాకపోకలపై ప్రత్యేక దృష్టి సారించాయి. దొంగతనాల నేపథ్యంలో రాత్రపూట తనిఖీలు ముమ్మరం చేశామని, దొంగలకు సంబంధించిన సమాచారం ఏమైనా తెలిస్తే సమీప పోలీసుస్టేషన్లకు తెలియజేయాలని సీఐ రమేష్ కోరారు.

చికిత్స పొందుతూ గిరిజనుడు మృతి

మారేడుమిల్లి: కాకినాడ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం ఓ గిరిజనుడు మృతి చెందాడు.మండలంలోని కుండడా పంచాయతీ మల్లిసాల గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు సోమవారం జీలుగ చెట్టు ఎక్కి కల్లు తీసే క్రమంలో జారిపడడంతో అతని తలకు తీవ్ర గాయాలయ్యాయి అతనిని చికిత్స కోసం కాకినాడ తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు.

షటిల్ ఆడుతూ లైన్‌మెన్ మృతి

మారేడుమిల్లి : షటిల్ ఆడుతుండగా ఒక్కసారిగా కుప్పకూలి ఓ లైన్‌మెన్ హఠ్మారణం పొందారు. వివరాలు ఇలా ఉన్నాయి. వై. రామవరం మండల డొంకరాయి గ్రామానికి చెందిన కర్రీ కార్తీక్ కుమార్ దొర (28), మారేడుమిల్లి సబ్‌స్టేషన్‌లో కాంట్రాక్ట్ లైన్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. బుధవారం రాత్రి గ్రామంలో షటిల్ ఆడుతుండగా కుప్పకూలి పోయాడు, అతనిని సమీప పీహెచ్‌సీకి తరలించగా అప్పటికే మృతి చెందిన్నట్టు వైద్యులు వెల్లడించారు. మృతిడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

185 కిలోల గంజాయి స్వాధీనం



పోలీసుల అదుపులో గంజాయి నిందితులు

మోతుగూడెం: మోతుగూడెం పోలీసులు వేర్వేరు కేసుల్లో 185 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురు నిందితులను అరెస్టు చేసి కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.మోతుగూడెం ఎస్ఐ బి.గోపాలరావు తెలిపిన వివరాలు ప్రకారం మోతుగూడెం చెక్‌పోస్టు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒడిశా నుంచి, వీర కేసులో చిత్రకొండ నుంచి మహారాష్ట్ర విజయవాడలకు తరలిస్తున్నారని తెలిపారు. గంజాయి విలువ సుమారు నాలుగు లక్షల వరకు ఉంటుందని తెలిపారు.

పాడేరు అసెంబ్లీలో టీడీపీకి చుక్కెదురు!

▶7వ పేజీ తరువాయి

పొత్తులో భాగంగా సీపీఐకి నియోజకవర్గ టికెట్ కేటాయించగా వైఎస్సార్‌సీపీ తరఫున పోటీ చేసిన గిడ్డి ఈశ్వరి గెలుపొందారు. 2019 ఎన్నికల్లో మాత్రం టీడీపీ ఒంటరిగా పోటీ చేసినప్పటికి వైఎస్సార్‌సీపీ ప్రభంజనాన్ని తట్టుకోలేక ఓటమి పాలైంది. ఈసారి ఎన్నికల్లో కూడా టీడీపీ బీజేపీ, జనసేనతో పొత్తు పెట్టుకుంది. పొత్తుల్లో భాగంగా ఈసారి పాడేరు అసెంబ్లీ స్థానంతో పాటు అరకు పార్లమెంట్ స్థానం కోసం బీజేపీ తీవ్రంగా పట్టుబడుతోంది. అరకు పార్లమెంట్ స్థానాన్ని బీజేపీ అభ్యర్థికి ఇచ్చేందుకు దాదాపుగా ఖరారైంది. పాడేరు అసెంబ్లీ స్థానం కూడా బీజేపీ ఇచ్చేందుకు టీడీపీ సూచనప్రాయంగా అంగీకారం తెలిపినట్లు సమాచారం.

రెబల్‌గా గిడ్డి ఈశ్వరి?

2019 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ తరఫున పోటీ చేసి ఎమ్మెల్యేగా విజయం సాధించిన గిడ్డి ఈశ్వరి కొన్నాళ్ళ తర్వాత 2018లో పార్టీ ఫిరాయించి టీడీపీలో చేరారు. 2019 ఎన్నికల్లో టీడీపీ నుంచి ఆమె పోటీ చేసినప్పటికి వైఎస్సార్‌సీపీ ప్రభంజనాన్ని తట్టుకోలేక ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత టీడీపీ ఆమెకు నియోజకవర్గ పార్టీ బాధ్యతలను అప్పగించడంతో కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తోంది. చాలా సందర్భాల్లో పార్టీ పెద్దలు పాడేరు వచ్చినప్పుడు ఆమెకే టీడీపీ టికెట్ కేటాయిస్తామని బహిరంగంగా ప్రకటించారు. కానీ ఇప్పుడు పొత్తుల్లో భాగంగా బీజేపీ కేటాయిస్తున్నారని తెలియడంతో ఆమె టీడీపీ తరఫున రెబల్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు సిద్ధపడినట్టు సమాచారం. ఇప్పటికే నియోజకవర్గంలోని అనుచర వర్గంతో ఈనెల 14న పాడేరులోని తన నివాసంలో అత్యవసర సమావేశం నిర్వహిస్తున్నామని తప్పకుండా హాజరు కావాలని ఆహ్వానాలు పంపించారు.

చక్రం తిప్పుతున్న కొత్తపల్లి గీత

గత ఎన్నికల తర్వాత బీజేపీలో చేరిన అరకు మాజీ ఎంపీ కొత్తపల్లి గీత అరకు పార్లమెంట్, పాడేరు అసెంబ్లీ స్థానాలు ఇవ్వాలని కేంద్ర నాయకత్వం వద్ద గట్టి పట్టుబడుతున్నట్లు తెలిసింది. ఇప్పటికే అరకు ఎంపీ స్థానం బీజేపీకి కేటాయించినట్లు తెలుస్తోంది. ఇక కొత్తపల్లి గీత, గిడ్డి ఈశ్వరి మధ్య గతంలో వైఎస్సార్‌సీపీలో ఉన్నప్పటి నుంచి విబేధాలు ఉన్నాయి. ఈ కారణంతోనే ఆమె పట్టుబట్టి మరి పాడేరు అసెంబ్లీ స్థానం కూడా బీజేపీ కేటాయించాలని అధిష్టానంపై తీవ్ర ఒత్తిడి తెస్తోందని వినికిడి. మాజీ ఎమ్మెల్యే దివంగత ఎంవీఎస్ సత్యనారాయణ కుమారుడు, మాజీ జీసీసీ చైర్మన్, టీడీపీ నేత ఎంవీఎస్ ప్రసాద్‌ను పాడేరు అసెంబ్లీ నుంచి బరిలోకి దింపాలని ఆమె ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఇందుకోసం ఎంవీఎస్ ప్రసాద్‌ను బీజేపీలోకి తీసుకువచ్చేందుకు శతవిధాల ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. కొద్దిరోజుల నుంచి కొత్తపల్లి గీత, ఎంవీఎస్ ప్రసాద్ టచ్‌లో ఉన్నారని కొంతమంది బీజేపీ, టీడీపీ శ్రేణులు చెబుతున్నారు.

టికెట్ రేసులో ఉన్నామని 'కురుసా' ఫ్యామిలీ లీకులు

అరకు పార్లమెంట్ స్థానంతో పాటు పాడేరు అసెంబ్లీ స్థానాల్లో బీజేపీ పోటీ చేస్తుందని తమకు పార్టీ అధిష్టానం నుంచి స్పష్టమైన సమాచారం ఉందని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర కాఫీ బోర్డు సభ్యుడు కురుసా ఉమామహేశ్వరావు బహిరంగంగానే చెబుతున్నారు. తమ కుటుంబం పార్టీ ఆవిర్భావం నుంచి ఏజెన్సీ ప్రాంతంలో బీజేపీ బలోపేతానికి కృషి చేసిందని వారంటున్నారు. పార్టీకి ఎన్నో సేవలు అందించామని, ఈ సారి తమ పార్టీ తరఫున అరకు పార్లమెంట్ లేదా పాడేరు అసెంబ్లీ స్థానానికి తాను లేదా తన సోదరి మాజీ జీసీసీ డీఎం కురుసా పార్వతమ్మ పోటీ చేస్తారని చెబుతున్నారు. జనసేన ఉనికి కరువైంది. కొసమెరుపు ఏంటంటే ఇతర పార్టీలతో టీడీపీ జత కట్టిన ప్రతీసారి పాడేరు అసెంబ్లీ స్థానాన్ని మిత్రపక్షాలకు కేటాయించి, పోటీ నుంచి తప్పుకుంటోంది.

రోడ్డు ప్రమాదాల్లో గోల్డెన్ అవర్‌పై విస్తృత ప్రచారం

కలెక్టర్ విజయ సునీత ఆదేశం



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ విజయ సునీత

సాక్షి,పాడేరు: రోడ్డు ప్రమాదాల్లో గోల్డెన్ అవర్‌పై విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఎం.విజయ సునీత ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా భద్రతా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రమాదాల సమయంలో మొదటి గంట అత్యంత కీలకమని, ఆ గోల్డెన్ అవర్‌లో అందించే ప్రథమ చికిత్సతో ప్రాణాలు కాపాడాగలమన్నారు. ప్రాణదాతలపై అవగాహన కల్పించడం ద్వారా ప్రమాదాల సమయంలో మరణాలు తగ్గించవచ్చన్నారు. రోడ్డు ప్రమాదాల్లో క్షతగాత్రులను గోల్డెన్ అవర్ సమయంలో ఆస్పత్రికి తరలించడం ద్వారా ప్రాణాలను కాపాడిన వారికి ప్రభుత్వం తరఫున రూ.5వేల నగదు, ధ్రువపత్రం అందిస్తామన్నారు.వాహన చోదకులంతా డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా పొందాలని, లైసెన్స్ లేకపోయినా, మద్యం మత్తులో వాహనాలు నడిపినా వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎస్పీ తుహిన్‌సిన్హా మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలను నడపరాదని, సర్వీస్ వాహనాలలో పరిమితికి మించి ప్రయాణికులను అనుమతించ వద్దన్నారు. ప్రస్తుతం ఎన్నికల సమయం కావడంతో తాయిలాలు, నగదు, గంజాయి, సారా రవాణా జరిగే అవకాశం ఉందన్నారు. డ్రైవర్లంతా మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ సమావేశంలో డీఎంహెచ్‌వో డాక్టర్ జమాల్‌బాషా, ప్రజా రవాణాశాఖ ఇంచార్జి డీఎం ఉమామహేశ్వరరెడ్డి, ఆర్అండ్‌బీ ఈఈ బాలసుందరబాబు, పంచాయతీరాజ్ డీఈఈ వినయ్‌కుమార్ రెడ్డి, పాడేరు,రంపచోడవరం రవాణాశాఖ అధికారులు లీలాప్రసాద్, ఆర్.రాజేష్‌కుమార్, వాసు, పలు మోటార్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌టీయూసీ సంయుక్త కార్యదర్శిగా కృష్ణారావు



సాక్షి,పాడేరు: వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్‌టీయూసీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా కాపుగంటి కృష్ణారావును నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం బుధవారం ప్రకటించింది.అరకులోయ నియోజకవర్గం, అరకులోయ పట్టణంలోని వర్తకసంఘం నేతగా కాపుగంటి కృష్ణారావు పనిచేస్తున్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

గంగవరం: రంపచోడవరం బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఉపాధి కూలీలకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన బ్యాంకుల్లోనూ ఖాతాలు నిర్వహించాలన్నారు. బ్యాంకు అందిస్తున్న రుణాలు తదితర విషయాలను వివరించారు. విశ్వనాథ్, రమేష్, సర్పంచ్ అక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన



చవిటిదిబ్బలులో తాటిబెల్లం తయారీపై రైతులకు శిక్షణ ఇస్తున్న అధికారులు

వై.రామవరం: మండలంలోని చవిటిదిబ్బలు గ్రామంలో ఏవో ఉషారాణి అధ్యక్షతన తాటిబెల్లం తయారీపై రైతులకు బుధవారం శిక్షణ ఇచ్చారు. పందిరిమామిడి హార్టీకల్చర్ రీసెర్చ్ సెంటర్ సీనియర్ సైంటిస్టు డాక్టర్ వెంగయ్య, ఐటీడీఏ పీఏఓ ఎల్ రాంబాబులు పాల్గొని తాటికల్లు నుంచి నీరా తీయడం, దానిని తాటిబెల్లంగా తయారు చేసే విధానాన్ని రైతులకు చూపించారు. వారు మాట్లాడుతు తాటి బెల్లంలో మినరల్స్, విటమిన్లు పుష్కలంగా ఉంటాయన్నారు. ఎంపీఓ సువర్ణ, సర్పంచ్ చిన్నమ్ములు తదితరులు పాల్గొన్నారు.

టీబీ రోగులకు పౌష్టికాహార కిట్లు పంపిణీ



టీబీ రోగులకు ఫుడ్ బాస్కెట్ కిట్లను అందజేస్తున్న డీఎంహెచ్‌వో డాక్టర్ జమల్‌బాషా

పాడేరు : టీబీ రోగులు తగిన జాగ్రత్తలు తీసుకొని క్రమం తప్పకుండా మందులు వాడడంతో పాటు నాణ్యమైన పౌష్టికాహారం తీసుకోవాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ జమల్‌బాషా స్పష్టం చేశారు. మంగళవారం పాడేరు ఐటీడీఏ ఆవరణలో పలువురు టీబీ రోగులకు ఫుడ్ బాస్కెట్ కిట్లను అందజేశారు. జిల్లా వ్యాప్తంగా టీబీ రోగులకు ఈ కిట్లను అందజేస్తున్నామన్నారు. వీటితో పాటు క్లీనికల్ రిజిస్టర్స్, రోగులకు కావల్సిన పలు వస్తువులను అందజేయాలన్నారు. టీబీ రోగులు ప్రతి నెల వైద్య పరీక్షలు నిర్వహించుకొని వ్యాధి తీవ్రతను తెలుసుకోవాలన్నారు. వైద్యాధికారి డాక్టర్ ఎల్.పూర్వజ, టీబీ జిల్లా ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, డీపీఎస్ రామరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

సీహెచ్‌వోలకు శిక్షణ ప్రారంభం



తొలి విడత శిక్షణకు హాజరైన సీహెచ్‌వోలు

పాడేరు : స్వచ్ఛమైన మనసు కలిగిన ఆదివాసీలకు సేవ చేయడం అదృష్టంగా భావించాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ జమల్‌బాషా స్పష్టం చేశారు. ఐటీడీఏలోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో మంగళవారం కేర్ కాంపేనీయన్ ఆధ్వర్యంలో సీహెచ్‌వో(కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్)లకు ప్రాంతీయ స్థాయి శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం-కేర్ కాంపేనీయన్ సంస్థతో చేసుకున్న ఒప్పందం ప్రకారం కమ్యూనిటీ స్థాయిలో ప్రజల ఆరోగ్యం, వారికి అందించే సేవలు, వారికున్న అపోహాలు వీడేలాశిక్షణ అందజేస్తున్నామన్నారు. బ్రెస్ట్ ఫీడింగ్, ప్రసవానికి ముందు, తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలు, హైరిస్క్ కేసులలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, గర్భిణీలు ఆస్పత్రుల్లోనే ప్రసవాలు అయ్యేలా అవగాహన కల్పించేందుకు శిక్షణ తరగతులు ఉపయోగపడుతుందన్నారు. కేర్ కాంపీనియన్ జిల్లా కో-ఆర్డీనేటర్ డాక్టర్ జయభార్గవి మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖ కమీషనర్ జె.నివాస్ ఆదేశాల మేరకు ప్రతి జిల్లా నుంచి నలుగురు డాక్టర్లు, ప్రతి ప్రభుత్వ ఆస్పత్రి నుండి ముగ్గురు సీహెచ్‌వోలకు మాస్టర్ ట్రినీలుగా శిక్షణ ఇస్తామన్నారు. జిల్లాలో ఉన్న 187 మేందిని నాలుగు విడతలుగా శిక్షణ ఇస్తామన్నారు.మాస్టర్ ట్రినీ, గోమంగి పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్, స్టాటిస్టికల్ ఆఫీసర్ కై లాష్, సీహెచ్‌వోలు, తదితరులు పాల్గొన్నారు.

గిరిసీమలో ప్రగతి సిరులు

- ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి ప్రాధాన్యం
- సబ్ ప్లాన్ నిధుల సద్వినియోగంతోనే అది సాధ్యం
- గత ఐదేళ్లలో రూ.20 వేల కోట్లు వెచ్చించిన రాష్ట్ర ప్రభుత్వం
- సమీక్ష సమావేశంలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ మెంబర్ శంకర్ నాయక్



మాట్లాడుతున్న ఎస్టీ కమిషన్ సభ్యుడు శంకర్ నాయక్

సాక్షి, అనకాపల్లి, చోడవరం రూరల్: అధికారులు తమ పరిధిలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను కచ్చితంగా సద్వినియోగం చేయాలని, అవసరమైతే అంతకుమించి నిధులు వెచ్చించినా మంచి దేనని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు వడిత్యా శంకర్ నాయక్ సూచించారు. గిరిజనులకు అండగా నిలవడంలో గత ప్రభుత్వాలకు నేటి జగనన్న ప్రభుత్వానికి ఎంతో తేడా ఉందని, వారిని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నిలపడమే సర్కారు ధ్యేయమన్నారు. బుధవారం జిల్లా పర్యటనలో భాగంగా చోడవరం వచ్చిన ఆయన స్థానిక అంబేడ్కర్ భవన్‌లో ట్రైబల్ రైట్స్ ఫోరమ్ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ నాయకులు, మాడుగుల, బుచ్చెయ్యపేట, చోడవరం మండల అభివృద్ధి అధికారులు, తహసీల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకుల అభిప్రాయాల మేరకు ఆయన స్పందించారు. ఆయా మండలాల పరిధిలో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు ఎంతెంత మేరకు విడుదలయ్యాయి, వాటిని ఎంతమేరకు వెచ్చించారు అడిగి తెలుసుకున్నారు. 2019 నాటి లెక్కలతో ఆగిపోకుండా 2024 నాటి పరిస్థితికి అనుగుణంగా ఆయా వర్గాల అభివృద్ధికి అధికారులు పెద్ద మనసుతో పాటుపడాలన్నారు. విద్యార్థి సంఘ నాయకునిగా ఉన్నప్పటినుంచి తనకు ఆయా వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలపై సంపూర్ణ అవగాహన ఉందన్నారు. తహసీల్దార్లు ఎస్టీ సబ్ ప్లాన్ ఏరియాలో గిరిజనులకు శ్మశానవాటికలు లేని గ్రామాలను గుర్తించి, అలాంటి చోట కనీసం అర ఎకరం నుంచి రెండు ఎకరాల మేరకు కేటాయింపు చేయాలని సూచించారు. ఆయా వర్గాలకు కేటాయించిన 6 శాతం నిధులను తప్పకుండా వారి సంక్షేమానికే ఖర్చు చేయాలన్నది తమ కమిషన్ అభిమతమని స్పష్టం చేశారు. అంతకు ముందు ట్రైబల్ రైట్స్ ఫోరమ్ వ్యవస్థాపకుడు ఆర్.ఎస్.వరహాలు దొర తన అధ్యక్షోపన్యాసంలో ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యలను కమిషన్ సభ్యుడి దృష్టికి తీసుకొచ్చారు. ఆర్క్ సంస్థ కార్యదర్శి డి.ఎస్.ప్రసాద్, విశ్రాంత లెక్చరర్ నడుపూరి దేముడు, అంబేడ్కర్ సంఘం ప్రతినిధి వరప్రసాద్ తదితరులు పలు సమస్యలను, అనుకూల పరిష్కారాలను సూచించారు. ఆయనతోపాటు పర్యటనలో ఏజెన్సీ ఎంపీటీసీ సభ్యుడు పూర్ణరావు, వైద్య ఆరోగ్య కార్యకర్తల సంఘం ప్రతినిధి మామిడి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీలను విస్మరించిన టీడీపీ సర్కారు

గత టీడీపీ ప్రభుత్వం ఎస్టీలను విస్మరించిందని.. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఎస్టీలకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసిందని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు శంకర్ నాయక్ అన్నారు. అనకాపల్లి రింగ్‌రోడ్డులో గల ప్రైవేటు హోటల్లో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. టీడీపీ ఐదేళ్ల పాలనలో ఎస్టీలకు రూ.5 కోట్లు ఖర్చు చేస్తే..అంతకు నాలుగు రెట్లు ఎక్కువగా రూ.20 వేల కోట్లు ఎస్టీ సంక్షేమానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఖర్చు చేసిందని చెప్పారు. గిరిజనులు అభివృద్ధి చెందేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ఒక డిప్యూటీ సీఎం, ఒక మంత్రి పదవి ఇవ్వడమే కాకుండా టీటీడీ దేవస్థానం పాలకమండలిలోనూ, శ్రీశైలం పాలకమండలిలో ఎస్టీలకు సముచిత స్థానం కల్పించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు.

ఆదివాసీ బతుకుల్లో వెలుగులు

మాడుగుల: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వెనుకబడి ఉన్న ఆదివాసీ బతుకుల్లో వెలుగులు నింపిన దేవుడని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు శంకర్‌నాయక్ అన్నారు. బుధవారం మాడుగుల వచ్చిన ఆయన స్థానిక ఎస్టీ బాలికల, బాలుర వసతి గృహాలను తనిఖీ చేశారు. అక్కడ వంటకాలు, కూరగాయలు, బియ్యం ఎలా ఉన్నాయో పరిశీలించారు. మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం తయారు చేయడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో మాట్లాడారు. మెనూ ప్రకారం భోజనాలు పెడుతున్నారా లేదా ఆరా తీశారు. భోజనాలు రుచిగా వండి పెడుతున్నారని, సదుపాయాలు కూడా బాగున్నాయని విద్యార్థులు బదులిచ్చారు. విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యమని నమ్మిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రూ.20 వేల కోట్లు గిరిజనాభివృద్ధికి ఖర్చుపెట్టారన్నారు. అమ్మ ఒడి, విద్యాదీవన, వసతి దీవెనతోపాటు విదేశీ విద్యా దీవెన వంటి పథకాలతో నిరుపేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య అందించడంతోపాటు ప్రత్యేకంగా గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేశారన్నారు. మాడుగులలో రెండు ఎస్టీ వసతి గృహాలు ఏర్పాటు చేసి, గ్రామాలకు పక్కా రహదారులు, తాగునీరు అందించి గిరిజనాభివృద్ధికి డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ఆదర్శంగా తీసుకొని గిరి విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకొని, ఉన్నతమైన ఉద్యోగాలలో స్థిరపడి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాన్ని నెరవేర్చాలని ఆకాంక్షించారు. మైదాన ప్రాంత గిరిజనులకు ఐటీడీఏ రాయితీలు అందడం లేదని ట్రైబల్ రైట్స్ ఫోరమ్ వ్యవస్థాపకుడు ఆర్.ఎస్.వరహాలు దొర శంకర్ నాయక్ దృష్టికి తీసుకెళ్లారు. అధికారులు తదితరులున్నారు.